పేదల సంక్షేమమే కూటమి ధ్యేయం

టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జననేత న్యూస్: పేదల కళ్ళల్లో ఆనందమే ధ్యేయంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్లో పలు పోలింగ్ బూత్‌లలో చేపడుతున్న ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో గంటా నూకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలతోపాటు అదనంగా అవసరమైన అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వంగా ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందని అన్నారు. ఏడాదికి పేదల సంక్షేమం కోసం 89,000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ చురకల రమణ, నాయకులు వాసుపల్లి గరగయ్య, పైడిపల్లి నర్సింగరావు, మట్టా దాసు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.